**రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:**

# ‘మతతత్వ మరియు లక్ష్యంతో తలపెట్టిన హింస నివారణ (న్యాయం సమకూర్చడం, పరిహారం) బిల్లు’ ను ఎందుకు వ్యతిరేకించాలి?

**అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

రెండేండ్ల క్రితం శ్రీమతి సోనియా గాంధిగారి నేతృత్వంలోని జాతీయ సలహా మండలి (ఎన్.ఎ.సి.) ‘మతతత్వ మరియు లక్ష్యంతో తలపెట్టిన హింస నివారణ (న్యాయం సమకూర్చడం, పరిహారం) బిల్లు’ యొక్క ముసాయిదాను సమర్పించింది. ఈ ముసాయిదా బిల్లును సంప్రదింపుల కోసం నెట్ లో పెట్టారు. ‘శాంతి భద్రతలు’, ‘సామాజిక క్రమబద్దీకరణ’ అనేవి రాష్ట్రాల పరిదిలో ఉన్న అంశాలు, అందువలన ఆ అంశాలపై పార్లమెంటు ద్వారా చట్టంతెస్తే అది రాష్ట్రాల పరిదిని ఉల్లంఘించినట్టు అవుతుందని, ఇతర అంశాలతో కలిపి ఈ బిల్లుపై తీవ్రమైన విమర్శను అప్పుడు వ్రాసాను. ఈ బిల్లు చాలా పక్షపాత వైఖరిని సృష్టిస్తున్నది, ఎందుకంటే ఇది పుట్టుక ఆధారంగా అధికసంఖ్యాకులను (మెజారిటీ), స్వల్ప సంఖ్యాకులను (మైనారిటీలు) నిర్ణయిస్తుంది. దీని క్రింద నియమితులయ్యే అధికారులకు అదుపులేని అధికారాలను కట్టబెడుతున్నది, ఒక మతం ప్రాతిపదికపై సంకట నివారణ, బాధ్యతా నిర్వహణ ప్రమాణాలను ఇది నిర్దేశిస్తున్నది. 2011లో జరిగిన జాతీయ సమన్వయ మండలి (ఎన్.ఐ.ఎ.) సమావేశంలో ముఖ్య మంత్రులు పార్టీబేధాలను ప్రక్కన పెట్టి ఈ బిల్లును, ఇది రాజ్యాంగంలో పేర్కొన్న సంయుక్త పరిపాలనా విధానాలకు వ్యతిరేకమని చెబుతూ, వ్యతిరేకించారు.

హోం మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు మరోసారి ఈ ముసాయిదా బిల్లును పంపడం చూస్తె, అది లోక్ సభ ఎన్నికల ముందు దేశాన్ని మత ప్రాతిపదికన చీల్చే ప్రయత్నములా కనబడుతున్నది. ఇప్పటివరకు దానికి సంబంధించిన అన్నీ వర్గాలతో సరైన స్థాయిలో సంప్రదింపులు కూడా జరపలేదు.

నిన్న, అంటే డిసెంబరు 2, 2013 నాడు, తమిళనాడు ముఖ్య మంత్రి డాక్టర్ జె జయలలిత ఆమెకు ఆబిల్లుపై ఉన్న తీవ్ర వ్యతిరేకతను క్షుణ్ణంగా తెలియజేస్తూ ప్రధాన మంత్రికి ఉత్తరం వ్రాసింది. ప్రభుత్వం

పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో దీనిని గురించి ఎ.ఐ.ఎ.డి.ఎం.కే. నాయకులు ప్రస్తావించారు. తమిళనాడు ముఖ్య మంత్రి ఈ బిల్లుకు తమ వ్యతిరేకతను మరోసారి స్పష్టంచేసింది. 'శాంతి భద్రతలు', 'సామాజిక క్రమబద్దీకరణ' అనేవి రాష్ట్ర పరిధిలో ఉన్న అంశాలు అనీ, ఈ బిల్లు లోని చాలా అంశాలు రాజ్యాంగంలోని సంయుక్త పాలనా పద్ధతిని విశ్చిన్నం చేస్తాయనీ ఆ ఉత్తరంలో వ్రాసిఉన్నది. ఈ బిల్లులోని అంశాలు చాలా అస్పష్టంగా ఉన్నాయనీ, వాటిని తీవ్రంగా దుర్వినియోగం చేసేఅవకాశం ఉన్నదనీ, ఆమె పెర్కొనది. ఇదివరకటి బిల్లుతో పోలిస్తే కొన్ని నామమాత్రమైన మార్పులు మార్పులు మాత్రమే చేశారనీ, దానికి తమ తీవ్ర ఆక్షేపణను ఆమె తెలిపారు. 'ప్రతికూల వాతావరణం' అనే పదాన్ని 'బెదిరింపు, ప్రతికూల లేక అసభ్య వాతావరణం' గా నిర్వచించడాన్ని ఆమె మరోసారి గుర్తుచేశారు. ఈ పదానికి ఎన్నో రకాల అర్థాలను తీయవచ్చు. ఈ బిల్లు క్రింద మతకల్లోలాలకు నడిబోడ్డయిన ప్రాంతాలలో పనిచేసే అధికారుల కార్యాచరణను పూర్తిగా స్తంబింపజేసే విధంగా ఉన్నది, అని ఆమె అన్నారు. ఈ బిల్లు క్రింద సంతరించే అధికారాలతో రాష్ట్రాల్లో ఎన్నిక కాబడిన ప్రభుత్వాల అధికారాలను కాలరాచే ప్రయత్నం కనబడుతున్నది. "అయినప్పటికీ, భారత ప్రభుత్వం అనుసరించరాని, వ్యతిరేక ఫలితాలనిచ్చే, ఎకపక్షమైన విధానాలతో అధికారాన్ని పైనుండి క్రిందికి బలవంతంగా రుద్దే ప్రక్రియను అనుసరిస్తూ, సమాంతర అధికారాలతో రాజ్యాంగ పరంగా రాష్ట్రాల పరిధిని ఆక్రమించాలనే ప్రయత్నిస్తున్నది," అనే వాక్యంతో ఆ ఉత్తరాన్ని ముగించింది.

ఈ ముసాయిదా బిల్లును ఇంకా బహిర్గతం చేయనప్పటికీ, తమిళనాడు ముఖ్య మంత్రి దీనిని బహిరంగ చర్చకు తీసుకురావడం మంచిదయ్యింది. ఆమె ఆలోచనలు చాలా హేతుకంగాను, ఆధారాలతో కూడినవిగాను, రాజ్యాంగం యొక్క సంయుక్త పాలనా విధానానికి అనుగుణంగాను ఉన్నాయి.

***